ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 207 | పేజీలు: 5 | వెల: రూ.3/- | మంగళవారం 3 నవంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

కదంతొక్కిన కాషాయ శ్రేణులు

త్రివర్ణ పతాకం చేతబూని హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర..

'ఇండియా' కూటమికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా మహా పాదయాత్ర

'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' నినాదంతో బీజేపీ ర్యాలీ

బషీర్‌బాగ్ నుంచి మొజాంజాహీ మార్కెట్ వరకు 1.5 కిలోమీటర్ల మేర పాదయాత్ర

పాదయాత్రకు ముందు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో అమిత్ షా ప్రత్యేక పూజలు

కాంగ్రెస్ తీరుపై సోషల్ మీడియా వేదికగా అమిత్ షా తీవ్ర విమర్శలు




హైదరాబాద్, నవంబర్ 2 (ప్రభాత ఉదయం)

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం హైదరాబాద్‌లో మహా పాదయాత్ర చేపట్టారు. 'ఇండియా' కూటమి చేపట్టిన ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో బీజేపీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ పాదయాత్ర సాగింది. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' అనే నినాదంతో ఈ ర్యాలీని నిర్వహించారు.

నగరంలోని బషీర్‌బాగ్‌లో ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఈ పాదయాత్ర ప్రారంభమైంది. జాతీయ జెండా చేతబూని అమిత్ షా ముందుకు సాగగా, ఆయనతో పాటు కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. సుమారు 1.5 కిలోమీటర్ల మేర సాగే ఈ పాదయాత్ర మొజాంజాహీ మార్కెట్ వద్ద ముగియనుంది. అక్కడ జరిగే కార్నర్ మీటింగ్‌లో అమిత్ షా ప్రసంగించనున్నారు. ఢిల్లీలో ఆదివారం 'ఇండియా' కూటమి నిర్వహించిన ర్యాలీలో బీజేపీపై చేసిన విమర్శలకు ఆయన ఇక్కడ దీటైన సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.

పాదయాత్రకు ముందు, కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని అమిత్ షా సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. "వరుస ఓటములతో కుంగిపోయిన కాంగ్రెస్, ఇప్పుడు అరాచక చర్యలతో ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి అయినా సరే అధికారాన్ని దక్కించుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్ కుట్రపూరిత ప్రయత్నాల నుంచి మన ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఈ మహా పాదయాత్రలో పాల్గొంటున్నాను" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.

నగర పర్యటనలో భాగంగా, తొలుత అమిత్ షా ..మిగతా 2లో



స్వచ్ఛ ఇంధనమే భవిష్యత్తు!

శిలాజ ఇంధనాలపై ఆధారపడితే ఆర్థిక సంక్షోభాలు తప్పవు

పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులే భారత్ ప్రాధాన్యం

దేశ విద్యుత్ సామర్థ్యంలో 50 శాతానికి పైగా నాన్ ఫాసిల్ వాటా

భారత్ రెన్యువబుల్ ఎనర్జీ సమిట్‌లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, నవంబర్ 2 (ప్రభాత ఉదయం)

పశ్చిమాసియాలో సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ, భారత్ ఆర్థిక వృద్ధి బలంగా ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. నిరంతరాయంగా శిలాజ ఇంధనాలపై (ఫాసిల్ ఫ్యూయెల్స్) అతిగా ఆధారపడటం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోందని వ్యాఖ్యానించారు. ఇంధన భద్రత భవిష్యత్తు అంతా క్లీన్ ఎనర్జీలోనే (స్వచ్ఛ ఇంధనం) దాగి ఉందని ఆయన స్పష్టం చేశారు. దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 'భారత్ రెనివబుల్ ఎనర్జీ సమిట్ అండ్ ఎక్స్‌పో (దీ=జూజు) 2026' సదస్సును ప్రారంభించిన అనంతరం మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ సంక్షోభాలు ప్రతి దేశానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాయని మోదీ అన్నారు. ఇంధన భద్రతకు ఆర్థిక స్థిరత్వంతో ఉన్న బలమైన సంబంధాన్ని ఆయన గుర్తుచేశారు. ఫాసిల్ ఫ్యూయెల్స్ నిల్వలు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పరిమితంగా ఉన్నాయని, అయితే పునరుత్పాదక ఇంధన వనరుల సామర్థ్యానికి అంతులేదని వివరించారు. ప్రతి ప్రాంతం, ప్రతి దేశం కూడా సోలార్, విండ్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించుకునే అవకాశం ఉందని చెప్పారు.

ఆ చొరవ వల్లే భారత్ సంక్షోభాల నుంచి బయటపడింది: మోదీ

గత దశాబ్ద కాలంలో భారత్ సకాలంలో దేశీయంగా పెట్టుబడులు పెంచడం, పలు కీలక కార్యక్రమాల్ని అమలు చేయడం వల్ల ..మిగతా 2లో

మంత్రి పదవి ఇవ్వలేదు..

నిధులూ రావడం లేదు..

రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి ఆగ్రహం

మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన

సీఎం, డిప్యూటీ సీఎంను కలిసినా నిధులు రావడం లేదని విమర్శ

నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందని వ్యాఖ్య

బిల్లులు చెల్లించక రోడ్డు పనులు నిలిచిపోతున్నాయని ఆరోపణ


అభివృద్ధి జరగకపోతే ఎమ్మెల్యే పదవిని వదులుకుంటానని ప్రకటన



హైదరాబాద్, నవంబర్ 2 (ప్రభాత ఉదయం)

తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అడిగినా నియోజకవర్గానికి నిధులు రావడం లేదని వాపోయారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవిని సైతం త్యాగం చేస్తానంటూ ..మిగతా 2లో

తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి: అమిత్ షా



తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని ఆరోపణ

'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని వ్యాఖ్య

ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని విమర్శ

ఈవీఎంలపై రాహుల్ గాంధీ వైఖరిని ప్రశ్నించిన షా

తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా

హైదరాబాద్, నవంబర్ 2 (ప్రభాత ఉదయం)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిందని, ఆ పార్టీ వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' నినాదంతో తెలంగాణ బీజేపీ ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మోజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ..మిగతా 2లో

రోడ్లపై చెత్త కనిపించకూడదు..

ట్రాఫిక్ ఆగకూడదు

నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని సీఎం వార్నింగ్



హైదరాబాద్, నవంబర్ 2 (ప్రభాత ఉదయం)

హైదరాబాద్‌ను 'క్లీన్ అండ్ ట్రాఫిక్ ఫ్రీ సిటీ'గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. క్యూర్ పరిధిలోని మూడు కమిషనరేట్‌లలో గ్రీన్ ట్యాంకర్ల సరఫరా పెంచాలన్నారు. జూబ్లీహిల్స్ నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ జామ్‌లు లేకుండా సిగ్నల్ రహిత జంక్షన్‌లకు ప్రణాళిక ..మిగతా 2లో



రైతులను ఆదుకోవడంలో

రేవంత్ విఫలం:

హరీష్ రావు

వనపర్తి: నవంబర్ 2 (ప్రభాత ఉదయం)

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పాలమూరు ప్రాంతంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. శ్రీశైలం, జూరాల నుంచి అందుబాటులో ఉన్న కృష్ణా జలాలను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఎనిమిదేళ్ల పాటు రెండు పంటలు పండిన ప్రాంతంలో ఈసారి తొలి పంట కూడా ఎండిపోయిందని అన్నారు.

"కృష్ణా నీటిని ఎత్తుకుండా పాలమూరుకు కరువు తీసుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ పంటలు ఎండిపోలేదు. ప్రజలకు భరోసా ఇవ్వడంలో రేవంత్ రెడ్డి ..మిగతా 2లో



హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు.. ఫేజ్-2కు రూ.150 కోట్లు

హైదరాబాద్, నవంబర్ 2 (ప్రభాత ఉదయం)

హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశ (ఫేజ్-2) పనుల కోసం రూ.150 కోట్లు, ప్రభుత్వ రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయించింది. నగరంలో పెరుగుతున్న జనాభా, ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను శివారు ప్రాంతాలకు విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తాజా నిధులతో ఫేజ్-2కు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, ప్రాథమిక పనులు, ప్రతిపాదిత కారిడార్ల సర్వేలు వేగవంతం కానున్నాయి.

ఎల్‌నినోపై ప్రజలందరికీ అవగాహన అవసరం





రబీలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి.

నీటిని, విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలి.

జలసిరి కార్యక్రమాలతో నీటి సంరక్షణ.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

ఎల్ నినో పై రూపొందించిన షార్ట్ ఫిలిం విడుదల

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 2(ప్రభాత ఉదయం)

ఎల్ నినో పై ప్రజలందరికీ పెద్ద ఎత్తున అవగాహన కలిగేలా సాంస్కృతిక సారధి కళాకారులు తమ పాటలతో తెలియజేస్తున్నారని, షార్ట్ ఫిలిం కూడా రూపొందించడంతో సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసి విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఉండవల్లి మండలం, కంచుపాడు గ్రామానికి చెందిన ఔత్సాహిక షార్ట్ ఫిలిం డైరెక్టర్ శేషు ఎల్ నినో పై రూపొందించిన షార్ట్ ఫిలింను కలెక్టర్ సోమవారం తన ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ షార్ట్ ఫిలింను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ఉన్నతాధికారులకు కూడా పంపించాలని తద్వారా రాష్ట్రమంతటా అన్ని జిల్లాలలో విస్తృత ప్రచారం కల్పించవచ్చన్నారు. ప్రభుత్వం జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు జల సంరక్షణపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రబీ సీజన్లో రైతులు తమ బోరు, బావుల్లో నీటి లభ్యత ఆధారంగా ఆరుతడి పంటలను సాగు చేయవచ్చన్నారు. పప్పు దినుసులు, కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలపై దృష్టి సారించాలన్నారు. స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పండించే పంటలపై ఆసక్తి చూపితే తక్కువ నీటితోనే పంటలు పండించవచ్చన్నారు. నీటిని రీసైక్లింగ్ చేసే విధానాలపై మొగ్గు చూపితే, పెరటి తోటల్లోని మొక్కలకు ఆ నీటిని వినియోగించవచ్చన్నారు. ప్రతి ఇంటిపై వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు చిన్న సంపులు ఏర్పాటు చేసుకుని, ఇతర మార్గాల ద్వారా ఆ నీటిని గృహ అవసరాలకు వినియోగించేందుకు కృషి చేయాలన్నారు. వివిజి రాంజీలో జలసిరి కార్యక్రమాల్లో భాగంగా పంట కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణం పెద్ద ఎత్తున చేపట్టాలని తద్వారా భూగర్భ జలాలను అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందన్నారు. విద్యుత్తు కూడా పొదుపుగా వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జూలై వరకు ఎల్ నినో ప్రభావం ఉంటున్నందున నీరు, విద్యుత్ పొదుపు విషయంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో వచ్చే 8 నెలల పాటు ప్రజలు నీటి కొరతను అధిగమించేందుకు ఇలాంటి షార్ట్ ఫిలిమ్స్ దోహదపడతాయని రూపొందించిన నిర్వాహకులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ వీరప్ప, ఉద్యాన అధికారి రాజ్ కుమార్, షార్ట్ ఫిలింకు సహకారం అందించిన లక్ష్మణ్, శేషన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి...

అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది. ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు.

దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ పాదయాత్రకు 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం -- అరాచకవాదాన్ని అంతం చేద్దాం) అనే పేరు పెట్టింది. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు నిర్వహించిన 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి ప్రతిగా, ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని బీజేపీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్ పాదయాత్రతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ప్రణాళిక రూపొందించింది.

రోడ్లపై చెత్త కనిపించకూడదు..

ట్రాఫిక్ ఆగకూడదు

మొదటి పేజీ తరువాయి...

చేయాలని అధికారులను ఆదేశించారు.

నగరాన్ని క్లీన్ అండ్ ట్రాఫిక్ ఫ్రీగా మార్చాలి

భాగ్యనగరాన్ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ జామ్‌లు లేని సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. రోజూ ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఇండస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణకు పారిశ్రామిక వాడల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్‌తో పాటు ఇతర పనులకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో గ్రీన్ ట్యాంకర్స్‌ను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు.

గ్రీన్ వాటర్ సరఫరా మరింత విస్తరించాలి

నిర్మాణ రంగం, గ్రీనరీ మెయింటెనెన్స్, పార్కుల అభివృద్ధి వంటి అవసరాలకు తాగునీటిని ఉపయోగిస్తున్నారని, దీనికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించడం ద్వారా తాగునీటిని ఆదా చేయవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. జలమండలి తాలిపడతలో 19 ఎస్టీపీ నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో గ్రీన్ వాటర్ సరఫరాను మరింత విస్తరించాలని సీఎం సూచించారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టి ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

సిగ్నల్ ఫ్రీ ట్రాఫిక్ వ్యవస్థకు ప్రణాళికలు

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, సర్ఫరాజ్ అహ్మద్, జి. సృజన, తదితరులు పాల్గొన్నారు.

విద్యా వృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి







ముల్కలపల్లి పాఠశాలలో నూతన తరగతి గదులు ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే

స్వర్గీయ మందడి భూపాల్ రెడ్డి ఘనంగా నివాళి అర్పణ!

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 2(ప్రభాత ఉదయం)

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు పెంపొందించి విద్యావృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని గద్వాల ఎమ్మెల్యే మండల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారంగద్వాల మండలం ముల్కలపల్లి గ్రామంలో స్వర్గీయ మందడి భూపాల్ రెడ్డి జ్ఞాపకార్థం పునర్ నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన తరగతి గదులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు.ముందుగా స్వర్గీయ మందడి భూపాల్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భూపాల్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నోట్ పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ..."ముల్కలపల్లి గ్రామంలో స్వర్గీయ మందడి భూపాల్ రెడ్డి జ్ఞాపకార్థం ఈ పాఠశాల తరగతి గదులను అన్ని హంగులతో పునర్నిర్మించడం అభినందనీయం అని కొనియాడారు. చేతికొచ్చిన కొడుకు చిన్న వయసులోనే మరణించడం ఆ తల్లిదండ్రులకు తీరని లోటు అని, ఇలాంటి బాధ ఏ తల్లిదండ్రులకు రాకూడదని భగవంతుడిని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. భూపాల్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయ రాముడు, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు రమేష్ నాయుడు, లక్ష్మీకాంత్ రెడ్డి, సాయి శ్యామ్ రెడ్డి, యోగి, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, మందడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కదంతొక్కిన

కాషాయ శ్రేణులు

మొదటి పేజీ తరువాయి...

చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఇతర బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర నేపథ్యంలో బషీర్‌బాగ్, నాంపల్లి, అబిడ్స్, కోఠి, అష్టలక్ష్మి గంజ్ సహా పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించి, వాహనాలను దారి మళ్లించారు.

స్వచ్ఛ ఇంధనమే భవిష్యత్తు!

మొదటి పేజీ తరువాయి...

అంతర్జాతీయ పరిణామాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై మరీ ఎక్కువగా పడకుండా అడ్డుకోగలిగామని ప్రధాని వివరించారు. ఇదే సమయంలో పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ సాధించిన పురోగతిని మోదీ వివరించారు. భారత స్వచ్ఛ ఇంధన రంగాన్ని కేవలం హైడ్రో, సోలార్, విండ్, న్యూక్లియర్ విద్యుత్ వనరులకే పరిమితం చేయట్లేదని, గ్రీన్ హైడ్రోజన్ రంగంలోనూ ముందడుగు వేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో సగానికిపైగా వాటాను నాన్ ఫాసిల్ ఇంధన వనరుల ద్వారా సాధించాలనే 'పారిస్ ఒప్పందం' లక్ష్యాన్ని నిర్దేశించిన సమయం కంటే ఐదేళ్ల ముందుగానే, అంటే 2025 నాటికే భారతదేశం విజయవంతంగా చేరుకుందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం దేశ మొత్తం విద్యుత్ సామర్థ్యంలో ఈ శిలాజయేతర వనరుల వాటానే 50 శాతానికిపైగా ఉందని పేర్కొన్నారు. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని సాధించాలనే 'జుర్రా26' లక్ష్యం దిశగా భారత్ అడుగులు వేస్తూ- ఇప్పటికే దాదాపు 300 గిగావాట్ల మైలురాయిని చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. రానున్న 10-11 ఏళ్లలో దేశీయంగా మరో 500 గిగావాట్ల శిలాజయేతర విద్యుత్ సామర్థ్యాన్ని అదనంగా జోడించడమే భారతదేశ తదుపరి లక్ష్యమని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సూర్య ఘర్ పథకంతో 65 లక్షల ఇళ్లకు ప్రయోజనం

ఇళ్లపై సోలార్ విద్యుత్ వ్యవస్థల ఏర్పాటుకు ఉద్దేశించిన పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పురోగతిని మోదీ వివరించారు. 2024 ఫిబ్రవరిలో ప్రారంభించిన ఈ పథకం ద్వారా కోటి కుటుంబాలకు ప్రయోజనం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత రెండేళ్లలో 65 లక్షలకుపైగా ఇళ్లకు సోలార్ విద్యుత్ సదుపాయం అందిందని తెలిపారు. దీంతో ఆయా కుటుంబాల విద్యుత్ బిల్లులు సుమారు 76 శాతం తగ్గాయని చెప్పారు. ఇదే సమయంలో పీఎం- కుసుమ్ పథకం కింద 30 లక్షలకుపైగా రైతులకు సోలార్ విద్యుత్ వ్యవస్థల ద్వారా ప్రయోజనం కలుగుతోందని ప్రధాని పేర్కొన్నారు. దీని కింద ఒక్కో రైతుకు ఏడాదికి సుమారు రూ. 1 లక్ష వరకు ఆదా అవుతున్నట్లు అంచనా వేశారు. అలానే 44 వేలకుపైగా ప్రభుత్వ భవనాలపై ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థల వల్ల ఏటా దాదాపు రూ. 700 కోట్ల మేర ఆదా అవుతుందని వెల్లడించారు.

రైతులను ఆదుకోవడంలో

రేవంత్ విఫలం:

మొదటి పేజీ తరువాయి...

విఫలం అయ్యారు. కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో కరెంట్ కష్టాలు వచ్చాయి. కాంగ్రెస్ చేసిన పాపం ప్రజలకు శాపంగా మారింది. ప్రజల సంక్షేమం సీఎం రేవంత్‌కు పట్టదని, కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు" అని హరీష్ రావు మండిపడ్డారు. అంతేకాదు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా గతంలో 50 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 18 టీఎంసీలకే పరిమితమైందని విమర్శించారు. శ్రీశైలం, జూరాల నుంచి వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరువుతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం, యాసంగి రైతుబంధు అందించాలని ఆయన కోరారు. కరువు మండలాల ప్రకటనకే ప్రభుత్వం పరిమితమైందని, కరువు పరిస్థితులను పరిశీలించేందుకు తక్షణమే కేంద్ర బృందాన్ని పంపించాలని డిమాండ్ చేశారు. రైతులకు ధైర్యం చెప్పేందుకే తాము పర్యటిస్తున్నామని తెలిపారు.

మంత్రి పదవి ఇవ్వలేదు..

నిధులూ రావడం లేదు..

మొదటి పేజీ తరువాయి...

చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి చర్చకు దారితీశాయి.

గట్టుప్పల్ మండలంలో పర్యటించిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై మాట్లాడారు. పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని, అయినప్పటికీ మనసు చంపుకొని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే ఎక్కడికో వెళ్లిపోతాననే ఉద్దేశంతోనే ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందన్నారు. రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని, దీంతో పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయని చెప్పారు. ప్రస్తుత పనులకే నిధులు ఇవ్వకపోతే కొత్త పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు. జీతాలు, రైతు భరోసా వంటి పథకాలకు నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు.

మునుగోడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగకపోతే పదవులను పట్టుకుని వేలాడబోనని, అవసరమైతే ఎమ్మెల్యే పదవిని వదులుకోవడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. గతంలో తాను కష్టపడి గెలిపించిన పలువురు నేతలు తనను మోసం చేశారని ఆరోపించారు. ఎవరికీ భయపడేది లేదని, రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

రాజగోపాల్‌రెడ్డి తాజా వ్యాఖ్యలతో సీఎం రేవంత్‌రెడ్డితో ఆయనకు విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. గతంలోనూ ఇద్దరి మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి పాల్గొన్న సభకు రాజగోపాల్‌రెడ్డి హాజరుకావడంతో పరిస్థితులు సద్దుమణిగాయని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. అయితే రేడియల్ రోడ్ల టెండర్ల వ్యవహారం మళ్లీ వివాదానికి కారణమైంది. తన కుటుంబానికి చెందిన కంపెనీని ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపిస్తూ ఆయన న్యాయపోరాటం చేస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకా? లేక సీఎం రేవంత్‌రెడ్డితో మరోసారి నేరుగా తలపడేందుకు సంకేతమా? అన్న చర్చ మొదలైంది. ఇటీవల నిధుల విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పార్టీ నాయకత్వం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

రాజేంద్రనగర్ విద్యుత్ డి ఈగా గరుతమంత్ రాజు





రాజేంద్రనగర్ డివిజన్ విద్యుత్ డీఈ గా బాధ్యతలు స్వీకరించిన గురుతమంత్ రాజు ను కలిసి అభినందిస్తున్న ఉద్యోగులు

నూతన డి ఈ కి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది

రాజేంద్రనగర్, నవంబర్ 02(ప్రభాత ఉదయం)

రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డీఈ గా గరుతమంత్ రాజు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డిఈ గా పనిచేసిన రత్నాకర్ రావు మాస్టర్ ప్లాన్ డిఈ (టెక్నికల్) గా బదిలీపై వెళ్లారు. తూప్రాన్ డివిజన్ డివిజనల్ ఇంజనీర్ గా పనిచేసిన గరుతమంత్ రాజ్ రాజేంద్రనగర్ బదిలీపై వచ్చారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. పదవి బాధ్యతలు స్వీకరించిన గరుతమంత్ రాజును డివిజన్ పరిధిలోని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ, రమేష్ లు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం డి ఈ గరుతమంత్ రాజు మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు, ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో మెరుగైన సేవలు అందించటానికి బాధ్యతాయుతంగా పనిచేస్తామన్నారు. ప్రజలు తమ ప్రాంతాలలో ఉన్న విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా నూతన డి గరుతమంత రాజును సన్మానించిన వారిలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి నాగమణి, ఏఈ టెక్నికల్ (టెక్నికల్) గాయత్రి, అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీనివాస్, హర్షవర్ధన్, సురేష్ రెడ్డి, రమేష్, దుర్గాప్రసాద్, నరేష్, సుధాకర్ బాబు, ప్రవీణ్, షేక్ బాషా, మల్లేష్ రాజ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలి: ఏ డి ఈ కే ఈశ్వర్ ప్రసాద్

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

శివరాంపల్లి విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల దినోత్సవం

రాజేంద్రనగర్, నవంబర్2(ప్రభాత ఉదయం)

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి మంగళవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడీఈ కె ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. శివరాంపల్లిలోని కార్యాలయంలో విద్యుత్తు వినియోగదారులు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.



శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు ప్రధాన చేస్తున్న కమాండెంట్..



రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ లోని వరి పొలాలను పరిశీలిస్తున్న ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐ సీ ఏ ఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్

వరి పరిశోధన సంస్థలో పాలాలను పరిశీలిస్తున్న ఐ సీ ఏ ఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్

బుద్వేల్, నవంబరు 2 (ప్రభాత ఉదయం) :

రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐ ఐ ఆర్ ఆర్) లోని పంట పొలాలను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐ సీ ఏ ఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డి కె యాదవ లు సోమవారం పరిశీలించారు. వరి లో ఏ ఏ రకాలను పండిస్తున్నారు.. అని అడిగి తెలుసుకున్నారు. వారికి ఐ ఐ ఆర్ ఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ ప్రసాద్ సంస్థ లో జరుగుతున్న పరిశోధనల గురించి వివరించారు.

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా 11.07 లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీటి సరఫరా

రెండో రోజు 124 ట్రిప్పుల ద్వారా 1,107 కిలోలీటర్ల నీటి సరఫరా.. మూడు రీజియన్ల పరిధిలో 79 గ్రీన్ వాటర్ ట్యాంకర్లు

18 ఎస్టీపీల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ అవసరాలకు శుద్ధి చేసిన నీరు.. అత్యధికంగా సైబరాబాద్ రీజియన్‌లో 505 కిలోలీటర్ల సరఫరా

తాగునీటి సంరక్షణ, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగమే లక్ష్యం

హైదరాబాద్, నవంబర్ 2(ప్రభాత ఉదయం)

హైదరాబాద్ మహానగరంలో తాగునీటి సంరక్షణ, శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహించేందుకు జలమండలి ప్రారంభించిన గ్రీన్ వాటర్ ట్యాంకర్ల కార్యక్రమం కొనసాగుతోంది. నవంబర్ 1న జలమండలి 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన సోమవారం సాయంత్రం 6:30 గంటల వరకు 79 ట్యాంకర్ల ద్వారా 124 ట్రిప్పులు నిర్వహించి, మొత్తం 1,107 కిలోలీటర్ల (11.07 లక్షల లీటర్లు) శుద్ధి చేసిన నీటిని సరఫరా చేశారు. మూడు రీజియన్ల పరిధిలోని 18 మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీలు) నుంచి ఈ సరఫరా జరిగింది. ఇందులో ప్రభుత్వ శాఖల అవసరాలకు 609.5 కిలోలీటర్లు, ప్రైవేట్ అవసరాలకు 497.5 కిలోలీటర్ల నీటిని అందించారు.

రీజియన్ల వారీగా సరఫరా వివరాలు:

సైబరాబాద్ రీజియన్‌లో 14 ట్యాంకర్ల ద్వారా 34 ట్రిప్పులు నిర్వహించి 505 కిలోలీటర్ల నీటిని సరఫరా



చేశారు. హైదరాబాద్ రీజియన్‌లో 36 ట్యాంకర్ల ద్వారా 54 ట్రిప్పులతో 295.5 కిలోలీటర్లు, మల్కాజిగిరి రీజియన్‌లో 29 ట్యాంకర్ల ద్వారా 36 ట్రిప్పులతో 306.5 కిలోలీటర్ల నీటిని సరఫరా చేశారు.

తాగునీటి పాడుపునకు ప్రాధాన్యం:

నిర్మాణ పనులు, పార్కులు, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్, ఇతర తాగేతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. తద్వారా మంచినీటి వనరులపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు శుద్ధి చేసిన నీటి పునర్వినియోగాన్ని విస్తరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

రోజువారీ పురోగతిపై ప్రత్యేక పర్యవేక్షణ:

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల కార్యక్రమం అమలును రోజువారీగా పర్యవేక్షించేలా జలమండలి చర్యలు చేపడుతోంది. ప్రతి రీజియన్‌లో పనిచేస్తున్న ట్యాంకర్ల సంఖ్య, నిర్వహించిన ట్రిప్పులు, సరఫరా చేసిన నీటి పరిమాణం, ప్రభుత్వ, ప్రైవేట్ వినియోగం, ఎస్టీపీల వారీగా సరఫరా వివరాలను సమీక్షించనున్నారు. అలాగే ట్యాంకర్ల వినియోగ సామర్థ్యాన్ని పెంచడం, బుకింగ్స్‌కు అనుగుణంగా సరఫరాను విస్తరించడం, మరిన్ని ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ సంస్థలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయడంపై దృష్టి సారించనున్నారు. తాగునీటిని కేవలం తాగడానికి అవసరమైన పనులకే వినియోగించి, నిర్మాణాలు, గార్డెనింగ్, ఇతర తాగేతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని జలమండలి విజ్ఞప్తి చేసింది.

భక్తి శ్రద్ధలతో రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ వార్షికోత్సవం



బైబిల్ సందేశాలను వివరిస్తున్న పాస్టర్ సీ హెచ్ ప్రభావతి మోజెస్



పాటలు పాడుతున్న క్వయర్ బృందం



పాటలు పాడుతున్న చిన్నారులు

బుద్వేల్, నవంబరు 2 (ప్రభాత ఉదయం)

రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పల్ చర్చ్ వార్షికోత్సవం సోమవారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో జరిగింది. చర్చ్ పాస్టర్ సీ హెచ్ ప్రభావతి మోజెస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో దేవుడు చేసిన మేలులను గుర్తు చేసుకున్నారు. రాజేంద్రనగర్ లో దివంగత రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్ చేసిన సేవా పరిచర్యలు, బోధనలు, చర్చ్ నిర్మాణంలో ఆయన చూపిన శ్రద్ధ, త్యాగాలను గుర్తు చేసుకుని దేవుని మహిమ పరిచారు. ఈ సందర్భంగా పాస్టర్ సీ హెచ్ ప్రభావతి మోజెస్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ లో సేవ చేయడం దేవుని దర్శనం అన్నారు. ఆ దర్శనాన్ని రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్ తో కలిసి కొనసాగించడానికి దేవుడే కృప చూపాడన్నారు. వార్షికోత్సవం సందర్భంగా బైబిల్ సందేశాలను అందచేసిన బ్రదర్ జోబ్ మాట్లాడుతూ, మన దేహమే దేవుని ఆలయం అని, ఆ ఆలయాన్ని పరిశుద్ధంగా, పవిత్రంగా ఉంచుకోవాలన్నారు. మనుష్యులందరిని దేవుడు తన స్వాస్థ్యముగా చేసుకున్నాడని గుర్తు చేశారు. ఆయన పని నిచేసే వారిగా ప్రతి క్రైస్తవుడు ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎవాంజలిస్ట్ విజయ మాల పాల్గొని దేవుని సన్నిధి యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. దావీదు లాంటి మహారాజు దేవుని సన్నిధి లో గడపడానికి ఎంతో ఉత్సాహం చూపే వారని తెలిపారు. నేడు క్రైస్తవులుగా ఉన్న మనమందరం దేవుని సన్నిధి అయిన మందిరాన్ని ప్రేమించే వారిగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నార్మ్‌లో జరిగిన సదస్సు లో పాల్గొన్న భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్

రైతు కేంద్రంగా వ్యవసాయ పరిశోధనలు సాగాలి : డాక్టర్ మంగీలాల్ జాట్

బుద్వేల్, నవంబరు 2 (ప్రభాత ఉదయం) :

వ్యవసాయ పరిశోధనల్లో నూతన సవాళ్లకు అనుగుణంగా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్ సూచించారు. పరిశోధన ఫలితాలు క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేలా ఉండాలని పేర్కొన్నారు. ఐసీఏఆర్ పరిశోధన నిర్వహణ నిపుణుల (ఆర్ఎంపీ) కోసం 'నాయకత్వ శ్రేష్ఠత' అంశంపై రాజేంద్రనగర్ లోని నేషనల్‌అకాడమీఆఫ్‌అగ్రికల్చర్‌రీసెర్చ్‌మేనేజ్‌మెంట్ (నార్మ్) లో నిర్వహించిన 19వ కార్యనిర్వాహక అభివృద్ధి కార్యక్రమం (ఈడీపీ) ఆదివారం సాయంత్రం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జాట్ మాట్లాడుతూ... వ్యవసాయ పరిశోధనల్లో రైతు కేంద్రంగా ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, మారుతున్న వ్యవసాయ, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సంస్థాగత నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఐసీఏఆర్ సంస్థల్లో ఆర్థిక, మౌలిక సదుపాయాలు, మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు నిర్వాహక సామర్థ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేసేందుకు యువ, మధ్యస్థాయి శాస్త్రవేత్తలకు మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్మ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. మీనాక్షి సుందరం, జాయింట్ డైరెక్టర్, ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్స్‌తో పాటు వివిధ ఐసీఏఆర్ సంస్థలకు చెందిన డైరెక్టర్లు, జాయింట్ డైరెక్టర్లు సహా 13 మంది సీనియర్ వ్యవసాయ పరిశోధన అధికారులు పాల్గొన్నారు.



అనుమానస్పద స్థితిలో మృతి చెందిన బాలుడు

లక్ష్మీగూడలో అనుమానాస్పద స్థితిలో ఎనిమిదేళ్ల బాలుడి మృతి

బుద్వేల్, నవంబరు 2 (ప్రభాత ఉదయం) :

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఎనిమిదేళ్ల బాలుడు ఇంట్లో అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని మృతి చెందాడు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో లక్ష్మీ గూడ మహిళా మండలి బిల్డింగ్ వెనుక ఉన్న ఓ నివాసంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటన సమయంలో బాలుడి ఐదేళ్ల చెల్లెలు కూడా ఇంట్లోనే ఉన్నట్లు తెలిసింది. బాలుడి తల్లిదండ్రులు ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ జిల్లాకు చెందిన వలస కార్మికులు. తండ్రి కాటేదాన్‌లోని ఓ కంపెనీలో పనిచేస్తుండగా, తల్లిదండ్రులు పనుల నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు వెంటనే ఇంటికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.



బుద్వేల్ లో పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఓటరు గా నమోదు చేసుకోవాలని దరఖాస్తులను అందచేసి అవగాహన కల్పిస్తున్న జి ఆర్ ఎస్ నాయకులు పొరెడ్డి ధర్మా రెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య తదితరులు

బుద్వేల్, నవంబరు 2 (ప్రభాత ఉదయం) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం బుద్వేల్ బస్తీలో బీఆర్ఎస్ పార్టీ అత్తాపూర్ రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు పొరెడ్డి ధర్మ రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్సీ పటభద్రుల ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎర్రోళ్ల యాదయ్య, బండ్ల నరేంద్ర,సరికొండ దుర్గేష్,తనీష్ గౌడ్,శివ ముదిరాజ్, సాయి గౌడ్, గిరిబాబు,గౌతమ్,లడ్డూ యాదవ్,రాజుగౌడ్,ఇద్రిస్,విజయ్, నరేష్ ధోని,అశ్వక్, శివ, రమేష్, బాలిరెడ్డి, రాజు, నీరజ్, రోహిత్ , ఫైజల్, బాలాజీ , ఉదయ్, బాబులు, ప్రదీప్, అభిలాష్, రాఘవేంద్ర,వినోద్ , తదితరులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

శివరాంపల్లి విద్యుత్ కార్యాలయంలో వినియోగదారులు సమస్యలు అధికారుల దృష్టికి రావాలి

రాజేంద్రనగర్, నవంబర్2(ప్రభాత ఉదయం) :

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి మంగళవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడీఈ కె ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. శివరాంపల్లిలోని కార్యాలయంలో విద్యుత్తు వినియోగదారులు మంగళవారం అధికారులు దృష్టికి తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను తీసుకురావచ్చని ఆయన చూపించారు.

ఆపదలో ఆపన్నహస్తంగా యువ ఆపద మిత్రలు!

8వ బెటాలియన్‌లో యువ ఆపద మిత్ర రెండో బ్యాచ్ శిక్షణ ముగింపు

వరదలు, అగ్నిప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేలా వారం రోజుల పాటు ప్రత్యేక శిక్షణ

శేరిలింగంపల్లి : నవంబర్ 2, (ప్రభాత ఉదయం)



విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు యువతను సిద్ధం చేయడమే లక్ష్యంగా యువ ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం, ప్రాణరక్షక నైపుణ్యాలను ఆచరణలో పెట్టడంపై యువతకు అవగాహన కల్పించారు. ఈ క్రమంలో 8వ బెటాలియన్‌లో యువ ఆపద మిత్ర రెండో బ్యాచ్‌కు నిర్వహించిన వారం రోజుల శిక్షణ విజయవంతంగా ముగిసింది. బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి సమక్షంలో, అడిషనల్ కమాండెంట్ ఎం. జయరాజు ఆధ్వర్యంలో శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్ డీ ఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో వరదలు, అగ్నిప్రమాదాలు తదితర విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాద బాధితులను రక్షించే విధానాలు, ప్రథమ చికిత్స, కార్డియోపల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్) వంటి ప్రాణరక్షక నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. కేవలం సిద్ధాంతపరమైన అవగాహనకే పరిమితం కాకుండా, ఆయా పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే అంశంపై ప్రాక్టికల్‌గా మెలకువలను నేర్పించారు.

సమాజ సేవలో యువ ఆపద మిత్రల పాత్ర కీలకం

శిక్షణ పూర్తి చేసుకున్న యువ ఆపద మిత్ర సభ్యులను అడిషనల్ కమాండెంట్ ఎం. జయరాజు అభినందించారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా సభ్యులకు సర్టిఫికెట్లు, ఐడీ కార్డులను అందజేశారు. ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సహాయ సహకారాలు అందించడంలో యువ ఆపద మిత్రల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను అవసరమైన సమయాల్లో సమర్థంగా వినియోగిస్తూ, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు డి. సత్యనారాయణ, వి. అనిల్ కుమార్, ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ బిందు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్‌డీఆర్ఎఫ్ బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. వారం రోజుల పాటు విపత్తుల నిర్వహణ, ప్రాణరక్షణ చర్యల్లో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న యువ ఆపద మిత్ర సభ్యులకు అధికారులు అభినందనలు తెలిపారు.



ఆగి ఉన్న డీసీఎంను ఢీకొన్న కారు

ఒకరి మృతి, డ్రైవర్‌కు గాయాలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 2(ప్రభాత ఉదయం):

ఇటిక్యాల మండలం ధర్మవరం స్టేజ్ సమీపంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న డీసీఎంను కారు ఢీకొన ఘటనలో ఒకరు మృతి చెందగా మరొక్కరికి గాయాలయ్యాయి. ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లా పులకుంట గ్రామానికి చెందిన మల్లికార్జున్ (40), బాలాజీ డ్రైవర్ తో పాటు మల్లికార్జున్ ఇద్దరు కలిసి హైదరాబాద్ నుంచి కారులో స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఇటిక్యాల మండలం ధర్మవరం స్టేజ్ వద్ద జాతీయ రహదారి పై అగిఉన్న డీసీఎం వాహనాన్ని కారు ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జునుజ్జైంది. ఈ ఘటనలో మల్లికార్జున్(40) మృతి చెందాడు. డ్రైవర్ బాలాజీకి స్వల్పగాయాలయ్యాయి. కోదండపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



కొండాపురం స్టేజ్ వద్ద ట్రాఫిక్ బారికేడ్లు ఏర్పాటు!

వాహనదారుల భద్రతకు కేటీ దొడ్డి ఎస్ఐ శ్రీనివాసులు ప్రత్యేక చొరవ

కేటిదొడ్డి పోలీసు సేవలను అభినందించిన మండల ప్రజలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 2(ప్రభాత ఉదయం):

వాహనదారుల భద్రతకు, రోడ్డు ప్రమాదాల నివారణకు కేటిదొడ్డి ఎస్ఐ శ్రీనివాసులు ప్రత్యేక చొరవ చూపించారు. కేటిదొడ్డి మండలం కొండాపురం స్టేజ్ సమీపంలో రాయచూర్ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన బారికేడ్లు ఏర్పాటు చేయించి, వాహనదారులకు భద్రత కల్పించేలా చర్యలు చేపట్టారు. ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యంగా ఎస్ఐ శ్రీనివాసులు తీసుకున్న ఈ చర్యపై కేటిదొడ్డి మండల ప్రజలు, కొండాపురం గ్రామ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజల భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లోనూ మండల ప్రజలకు పోలీస్ శాఖ అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు సేవలు అభినందనీయమని కొనియాడారు.



విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేసీయో చెక్‌లు

అందజేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 2(ప్రభాత ఉదయం):

విధి నిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు.సోమవారం జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో 2025 సంవత్సరం లో అనారోగ్యం తో మృతి చెందిన హోమ్ గార్డ్ అధికారి ఏ. స్వాములు, 2024 సంవత్సరం లో రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన హోమ్ గార్డ్ అధికారి కె. ధన్ రాజ్ రాథోడ్ ల కుటుంభ సభ్యులకు ఎక్స్ గ్రేసీయో ఫండ్స్ క్రింద తల 5 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధి నిర్వహణలో మృతి చెందిన సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మృతిచెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ద్వారా అందాల్సిన సంక్షేమ ప్రయోజనాలు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు.కుటుంబ సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారికి అందాల్సిన మిగిలిన ప్రయోజనాలు కూడా త్వరితగతిన అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల పోలీస్ శాఖ నిరంతరం బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో సాయి కృష్ణ, ఆర్. ఐ వెంకట్, స్వాములు కుటుంబ సభ్యులు కళావతి, దన్ రాజ్ రాథోడ్ భార్య భావన, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



గంజాయి మత్తులో యువత భవిష్యత్తుతో చెలగాటం!

ఐదు కేసులు నమోదైనా మారని నిందితుడి తీరు.. గంజాయి అక్రమ రవాణాదారుడిపై సైబరాబాద్ పోలీసుల పీడీ యాక్ట్ అస్త్రం

శేరిలింగంపల్లి : నవంబర్2,(ప్రభాత ఉదయం)

సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి అక్రమ రవాణాను వృత్తిగా మార్చుకుని, వివిధ రాష్ట్రాల్లో తన నెట్‌వర్క్‌ను విస్తరించిన నిందితుడిపై సైబరాబాద్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి ఐదు కేసులు నమోదైనా అతడి కార్యకలాపాలు కొనసాగుతుండటంతో, మరోసారి అదే నేరాలకు పాల్పడకుండ అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ పీడీ యాక్ట్ ప్రయోగించారు. యువతను మత్తు పదార్థాలకు చేరువ చేసే అక్రమ దందాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు.గంజాయి మత్తు యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న వేళ.. అక్రమ రవాణా ముఠాలపై సైబరాబాద్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి గంజాయిని సేకరించి, వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాకు చెందిన సచిన్ గంగారాం మరుతి చవాన్ (36)పై పీడీ యాక్ట్ ప్రయోగించారు. పలుమార్లు కేసులు నమోదైనా నేర కార్యకలాపాలకు అడ్డుకట్ట పడకపోవడంతో ముందస్తు నిర్బంధానికి ఆదేశాలు జారీ చేశారు.



గంజాయి విక్రయం అక్రమ రవాణా చేస్తున్న గంగారాం మారుతి చావాన్

ఐదు కేసులు.. మూడు రాష్ట్రాల్లో నెట్‌వర్క్!

పోలీసుల వివరాల ప్రకారం 2020 నుంచి 2026 మధ్య సచిన్‌పై గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో మూడు, మహారాష్ట్రలో ఒకటి, కర్ణాటకలో మరొక కేసు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లో గంజాయి సేకరణ, రవాణా, విక్రయాల కోసం పరిచయాలను, నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. గంజాయిని అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నట్లు పేర్కొన్నారు.

మత్తు దందాకు పీడీ యాక్ట్‌తో కళ్లెం!

గంజాయి అక్రమ రవాణాను పదేపదే కొనసాగించడం ప్రజారోగ్యానికి, ప్రజా శాంతికి ముప్పుగా పరిణమించే అవకాశాలున్న నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ నిందితుడిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తూ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.

యువతను మత్తు బారిన పడేసే అక్రమ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనే సంకేతాన్ని ఈ చర్య ద్వారా పోలీసులు ఇచ్చారు. గంజాయి సరఫరా, విక్రయాలపై నిఘా కొనసాగిస్తూ మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.



కేటిదొడ్డి ప్రజావాణికి మూడు ఫిర్యాదులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 2(ప్రభాత ఉదయం):

కేటిదొడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు అందాయి. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను ఎంపీడీవో రమణరావుకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ నుండి రెండు ఫిర్యాదులు, పోలీస్ శాఖ నుండి ఒకటి మొత్తం మూడు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమిత్ షా పాదయాత్రకు శేరిలింగంపల్లి బీజేపీ శ్రేణుల భారీ తరలింపు!

ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం.

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి : నవంబర్ 2,(ప్రభాత ఉదయం)



అమిత్ షా పాద యాత్రకు తరలి వళ్తున్న బీజేపీ నాయకులు..

ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణ, రాజ్యాంగబద్ధ సంస్థల గౌరవాన్ని కాపాడటమే లక్ష్యంగా తెలంగాణ బీజేపీ చేపట్టిన పాదయాత్రకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్న ఈ పాదయాత్రలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.'ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం. అరాచకవాదాన్ని అంతం చేద్దాం' అనే నినాదంతో నిర్వహించిన ఈ పాదయాత్ర నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న భారతరత్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ప్రారంభమై మొజంజాహి మార్కెట్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం, రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజల్లో విశ్వాసాన్ని బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.రాజ్యాంగ సంస్థలపై రాజకీయ ప్రచారాల నేపథ్యంలో ప్రజలు వాస్తవాలను పరిశీలించి, ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల అవగాహనతో వ్యవహరించాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత రాజ్యాంగ సంస్థల గౌరవం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని మరింత విస్తృతం చేయాలి

జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

దుర్గం చెరువు ఎస్టీపీ, గ్రీన్ వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఎండీ

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ట్రిప్పుల సంఖ్యను పెంచాలి

నిర్మాణ పనులు, గార్డెనింగ్‌కు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలి

ప్రతి ఎస్టీపీ వద్ద నీటి నాణ్యత వివరాలతో ఎల్ఈడీ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలి

మైండ్‌స్పేస్, రహేజా సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం

ట్యాంకర్ల బుకింగ్ నుంచి డెలివరీ వరకు ప్రత్యేక మొబైల్ యాప్ వినియోగం తప్పనిసరి



హైదరాబాద్, నవంబర్ 2(ప్రభాత ఉదయం)

మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో (ఎస్టీపీలు) శుద్ధి చేసిన నీటిని తాగునీటి యేతర అవసరాలకు విస్తృతంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం దుర్గం చెరువు ఎస్టీపీని సందర్శించిన ఆయన శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యతతో పాటు గ్రీన్ వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ కార్యకలాపాలను పరిశీలించారు. ట్యాంకర్ల ఫిల్లింగ్, సరఫరా, నిర్వహణ తీరును సమీక్షించారు. గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ట్రిప్పుల సంఖ్యను పెంచి, శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు.



నిర్మాణ పనులకు గ్రీన్ వాటర్ వినియోగించాలి:

అనంతరం జలమండలి అధికారులు, మైండ్‌స్పేస్, రహేజా గ్రూప్ ప్రతినిధులతో ఎండీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయా సంస్థల నిర్మాణ పనులు, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్ తదితర తాగేతర అవసరాలకు మంచినీటికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని సూచించారు. ఇందుకు అవసరమైన గ్రీన్ వాటర్ సరఫరా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 51లోని జలమండలి జలసంరక్షణ థీమ్ పార్కు గార్డెనింగ్ అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలన్నారు.

ప్రతి ఎస్టీపీ వద్ద నీటి నాణ్యత డిస్‌ప్లే బోర్డులు:

జలమండలి ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని ఎండీ ఆదేశించారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ నిర్దేశించిన వర్తించే ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి జరుగుతోందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఎస్టీపీ వద్ద ఎల్ఈడీ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేసి, బీఓడీ , సీఓడీ , టీఎస్ఎస్ , పీహెచ్ వంటి కీలక పారామీటర్ల వాస్తవ విలువలతో పాటు నిర్దేశిత ప్రమాణాలను ఎప్పటికప్పుడు ప్రదర్శించాలని సూచించారు. తద్వారా వినియోగదారుల్లో నీటి నాణ్యతపై నమ్మకాన్ని పెంపొందించవచ్చన్నారు.

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ట్రిప్పులు పెంచాలి:


జలమండలి 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన గ్రీన్ వాటర్ ట్యాంకర్ల కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని ఎండీ సూచించారు. మూడు రీజియన్ల పరిధిలోని ఎస్టీపీల నుంచి శుద్ధి చేసిన నీటిని నిర్మాణ సంస్థలు, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలు, ఇతర బల్క్ వాటర్ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ట్రిప్పుల సంఖ్యను పెంచడంతో పాటు, ఈ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.తాగునీటిని తాగునీటి అవసరాలకే వినియోగించి, ఇతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని ఉపయోగించడం ద్వారా మంచినీటి వనరులను సంరక్షించుకోవచ్చని పేర్కొన్నారు. గ్రీన్ వాటర్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ముందుకు రావాలని కోరారు.

ట్యాంకర్ల నిర్వహణకు ప్రత్యేక మొబైల్ యాప్:

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల బుకింగ్, కేటాయింపు, ఫిల్లింగ్, డెలివరీ ప్రక్రియలను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్నట్లు ఎండీ తెలిపారు. సంబంధిత డైరెక్టర్లు, మేనేజర్లు, ఆపరేటర్లు, ఫిల్లింగ్ స్టేషన్ ఇన్‌చార్జులు, ట్యాంకర్ డ్రైవర్లు తప్పనిసరిగా యాప్‌ను వినియోగించాలని ఆదేశించారు. బుకింగ్ నుంచి డెలివరీ వరకు ప్రతి దశ వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ట్యాంకర్ల సరఫరాలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి సైబరాబాద్ రీజియన్ ఈడి సంతోష్, సీజియం పద్మజతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.











అధిష్ఠానఆశీస్సులు.... సేవలను గుర్తించి సముచిత ప్రాధాన్యతకు అవకాశం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (ప్రభాత ఉదయం):

కరీంనగర్ నగరాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ పదవిపై అధికార పార్టీ నేతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పదవీకాలం ముగియడంతో తదుపరి నియామకంపై ఉత్కంఠ నెలకొంది. కీలకమైన ఈ పదవిని దక్కించుకునేందుకు ఆశావహులు తమదైన శైలిలో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరోసారి అవకాశం తనకే దక్కుతుందని ధీమాగా ఉండగా, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సైతం ఈ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు బీసీ సామాజిక వర్గం నుంచి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పేరు తెరపైకి రావడంతో సుడా పీఠం ఎవరిని వరిస్తుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.గతంలో సుడా చైర్మన్‌గా పనిచేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరోసారి అదే పదవిని దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు తనకు ఉన్నాయనే ధీమాతో ఆయన ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. గతంలో చైర్మన్‌గా పనిచేసిన అనుభవం తనకు కలిసివస్తుందని, మరోసారి అవకాశం లభిస్తుందని ఆయన ఆశాభావంతో ఉన్నట్లు సమాచారం.విద్యాసంస్థల అధినేత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సైతం సుడా చైర్మన్ పదవిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో పార్టీ తన సేవలను గుర్తించి సముచిత ప్రాధాన్యత కల్పిస్తుందనే ఆశాభావంతో ఆయన ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పదవి కోసం ఆయన కూడా తనవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.సుడా చైర్మన్ పదవి రేసులో బీసీ సామాజిక వర్గం నుంచి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పేరు వినిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో ఆయన ఈ పదవిని ఆశిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో ఈసారి సుడా చైర్మన్ పదవి బీసీ వర్గానికి దక్కుతుందా? అన్న ప్రశ్న ఆసక్తికరంగా మారింది.తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ గతంలో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడిగా, టీపీసీసీ బీసీ సెల్ మాజీ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. ఈ అనుభవంతో పాటు బీసీ సామాజిక వర్గంలో తనకున్న గుర్తింపు పదవి సాధించేందుకు దోహదపడుతుందని ఆయన వర్గీయులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.గతంలో సుడా చైర్మన్ పదవి ఓసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు దక్కిన నేపథ్యంలో ఈసారి బీసీ వర్గానికి అవకాశం కల్పిస్తారా? అన్న చర్చ మొదలైంది. పార్టీ నాయకత్వం సామాజిక సమీకరణాలు, నేతల సేవలు, రాజకీయ సమతూకాన్ని పరిగణనలోకి తీసుకుంటుందా? అనేది ఆసక్తికరంగా మారింది.ముగ్గురు నేతలు తమ ప్రయత్నాల్లో ఉండటంతో సుడా చైర్మన్ పదవి వ్యవహారం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్య నేతల మద్దతు ఎవరికి లభిస్తుంది? పార్టీ అధిష్ఠానం ఎవరిని ఎంపిక చేస్తుంది? గత చైర్మన్‌కే మరోసారి అవకాశం ఇస్తారా? లేక బీసీ నేతకు కొత్త బాధ్యతలు అప్పగిస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సుడా పీఠంపై ఆశావహుల పోటీలో చివరకు విజయం ఎవరిని వరిస్తుందో తేలాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.



బీజేపీ పాలకవర్గ అవినీతిపై బండి సంజయ్ మౌనం వీడాలి!

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (ప్రభాత ఉదయం):

కరీంనగర్ నగరపాలక సంస్థలో బీజేపీ పాలకవర్గంపై వస్తున్న అవినీతి ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు. నగరంలో కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని, పాలకవర్గంలోని కొందరు ప్రజాప్రతినిధులపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.కరీంనగర్‌లోని మంకమ్మతోటలో ఉన్న మీకోసం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చల్ల హరిశంకర్ మాట్లాడుతూ.. బీజేపీ పాలకవర్గంపై వస్తున్న ఆరోపణలకు బండి సంజయ్ బాధ్యత వహించి సమాధానం చెప్పాలని అన్నారు. అవినీతికి పాల్పడిన వారిని బ్లాక్‌లిస్టులో పెడతానని స్వయంగా బండి సంజయ్ ప్రకటించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. పాలకవర్గ సభ్యులు అవినీతికి పాల్పడకపోతే అలాంటి హెచ్చరికలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత కార్పొరేటర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా? లేక నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తారా? అని నిలదీశారు.బీజేపీ కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలో భవన నిర్మాణాలు చేపట్టే యజమానుల నుంచి కొందరు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని హరిశంకర్ పేర్కొన్నారు. నగరంలో గత ఎనిమిది నెలల 15 రోజులుగా జారీ చేసిన భవన నిర్మాణ అనుమతుల వివరాలను సేకరించి విచారణ జరిపించాలని బండి సంజయ్‌కు సూచించారు. నిర్మాణదారులను నేరుగా విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. కాంట్రాక్టర్లకు పనులు కేటాయించడం, బిల్లుల చెల్లింపుల్లో కమీషన్ల వ్యవహారంపై కూడా విచారణ చేపట్టాలని కోరారు.తాము చేస్తున్న ఆరోపణలకు సంబంధించి ఆడియో, వీడియో రికార్డులతోపాటు ఆధారాలు ఉన్నాయని చల్ల హరిశంకర్ వెల్లడించారు. వాటిని తీసుకొని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మీడియా సమక్షంలో ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. బండి సంజయ్ కూడా ప్రమాణానికి సిద్ధమా? అని సవాల్ విసిరారు. తాను చేసిన ఆరోపణలను నిరూపించలేకపోతే బహిరంగంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాస్తానని స్పష్టం చేశారు.తాము ఆధారాలు బయటపెట్టిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే విచారణ జరిపించి నిజానిజాలు నిగ్గు తేల్చాలని హరిశంకర్ డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత కార్పొరేటర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజాప్రతినిధులపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు పార్టీ నాయకత్వం బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తమ వద్ద ఉన్న ఆధారాలు బయటపెట్టిన రోజు బండి సంజయ్ రాజీనామా చేయాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. నగర ప్రజలకు వాస్తవాలు తెలియజేసి అవినీతి ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గర్రం ప్రశాంత్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అనూప్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు ఆరె రవి, చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, రాజ్‌కుమార్, బండ శ్రీకాంత్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, సీనియర్ నాయకులు కలర్ సత్తన్న, మిడిదొడ్డి నవీన్, సత్తినేని శ్రీనివాస్, నాగుల కిరణ్, సైఫ్, ఇర్ఫాన్, విజ్ఞాన్ శ్రీనివాస్, సాయి, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రక్షణ సేనలో చేరిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (ప్రభాత ఉదయం):

వైఎస్సార్సీపీ మాజీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదివారం హైదరాబాదులో తెలంగాణ రక్షణ సేనలో చేరారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షురాలు కవిత ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కరీంనగర్ జిల్లాలో పార్టీ బలోపేతానికి నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగంపల్లి నాగరాజు, కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ అంకం శివరాణి, రాష్ట్ర నాయకులు పి.శ్రీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా సువర్ణప్రాశన హోమం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (ప్రభాత ఉదయం):



శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం, ఆయురారోగ్యం మరియు శ్రేయస్సును ఆకాంక్షిస్తూ సువర్ణప్రాశన హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రాల నడుమ ప్రత్యేక హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు సాంప్రదాయబద్ధంగా సువర్ణప్రాశన చుక్కలను వేశారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో ఆరోగ్యం, శారీరక దృఢత్వం, మానసిక వికాసం పెంపొందుతుంది.కోల అన్నారెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ యజ్ఞంలో పాల్గొని పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, బొడ్ల శ్రీనివాస్, కొత్తూరి ముకుందశీ, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, తాటిపల్లి రాజేశ్వర్ రావు, రాపర్తి శ్రీనివాస్, ఆచార్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలియజేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608